పంచ గ్రామాల భూ సమస్యపై ధర్నా

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్‌లో సమైఖ్య ప్రజా రైతు సంక్షేమ సంఘం పంచ గ్రామాల సమస్యపై ధర్నా నిర్వహించింది. పంచ గ్రామాల ప్రజలకు ఎటువంటి షరతులు లేకుండా ఇళ్ళ రిపేర్లు, నిర్మాణాలను అనుమతించాలని, నిలిపివేసిన రిజిస్ట్రేషన్, క్రయ, విక్రయాలు వునరుద్దరించాలని నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిలిపివేసిన రిజిస్ట్రేషన్‌లను పునరుద్ధరించాలన్నారు. భూమిపై హక్కులు ఎవరివో హైకోర్టు ఇంకా తేల్చనవుడు, దేవస్థానం కూడా కేసులో కక్షిదారుగా ఉన్నపుడు ఆ దేవస్థానం అధికారికే అనుమతులు ఇచ్చే అధికారం ఇవ్వడ మేమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ, జి.వి. యం.సి. ఫ్లోర్ లీడరు 78వ వార్డు కార్పొరేటర్ డా బి.గంగారావు, టి.వి.కృష్ణంరాజు, సి.హెచ్.ఎస్.ఎస్.గోపాలకృష్ణ, వి.బి.ఎన్. ప్రతాప్, పి.రామారావు, సి.హెచ్.కోటేశ్వరరావు, ఎం.రామ బద్రరావు, వి.నారా యణరావు, కృష్ణారావు, బి.శంకరరావు, శ్రీనివాసరావు, శ్రీహరి పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో అంగన్వాడీలు దీక్షా శిబిరం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలంటూ కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె విరమించేది లేదని నినాదాలు చేశారు. అంగన్వాడి యూనియన్ నాయకులు మోద కొండమ్మ, వరహాలమ్మ, వెంకటలక్ష్మి, సింహాచలం, కాంతమ్మ, రాజేశ్వరి, సత్యవతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: సమస్యలపై ఆందోళన చేపడుతున్న అంగన్వాడి కార్మికులు, ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్‌టీయూసీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు పాదయాత్రలో సీఎం ఇచ్చిన హామీలను అమలుపరచాలని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మాడుగుల బస్టాండ్ వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 18 రోజులకు చేరింది. ఈ సందర్భంగా

మాడుగుల ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు ఆర్.రామలక్ష్మి. డి.పార్వతి. వి.ధనలక్ష్మి మాట్లాడుతూ దేశంలో మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి, పోషకాహారాన్ని అందించటానికి పిల్లల సమగ్ర అభివఅద్ధి పథకం (ఐసిడిఎస్) మంచి కృషి చేస్తుందన్నారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సిఐటియు నాయకులు ఇరట నరసింహామూర్తి అంగన్వాడీలకు మద్దతు తెలియజేశారు. తక్షణమే వీరి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

హామీలను మరిచిన వైసీపీ

విశాలాంధ్ర - అనంతగిరి: అధికారంలో రాక ముందు వైసీపీ ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మరిచిందని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఆరోపించారు. అనంతగిరి మండలం పెద్ద బిడ్డ పంచాయతీ కంటిపురం గ్రామంలో క్రిస్టమస్ వేడుకలకు హాజరైన ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. అంగన్వాడీలు ఆందోళన చేపడుతున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. డీఎస్సీ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలే లేవన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి బూటకపు మాటలు చెప్పి వైసీపీ ప్రభుత్వం మోసగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అనంతగిరి మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షుడు సమర్థి దొన్ను, పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకట రమణ రాజు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, మాజీ ఎంపీపీ పొద్దు అమ్మన్న, స్టేట్ తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి సాయిరాం, అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత

విశాలాంధ్ర - ఆనందపురం: భవిష్యత్తులో విద్యార్థులు మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు ముఖ్యమని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సొంత్యాం పంచాయతీలో శుక్రవారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఆయన ట్యాబులు పంపిణీ చేశారు. మండలంలో ఉన్న 8వ తరగతి విద్యార్థులకు సుమారు 642 ట్యాబ్‌లు పంపిణీ చేశామని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని పరిజ్ఞానం పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆడప లవరాజు, ఎంఈఓ పద్మావతి, జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచ్ లంక రాంబాబు, బొట్ట రామకృష్ణ, విద్యార్థి విభాగం గ్రీవెన్స్ అధ్యక్షులు రౌతు శ్రీను, మార్కెట్ డైరెక్టర్ రౌతు శ్రీను, ఎర్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ కేశవరావుపై సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు: పెదబయలు మండల కేంద్రంలో గల యువజన శిక్షణ కేంద్రంలో పెద బయలు, మండల ముంచంగిపుట్టు మండల పరిదిలోగల విద్యను అభ్యసిస్తున్న ఏకలవ్య పాఠశాలకు సంబంధించిన ప్రిన్సిపల్ కేశవరావుపై పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సస్పెన్స్ వేటు వేశారు. మెనూ సక్రమంగా అమలు చేయకపోవడంపై ప్రశ్నించిన ముంచంగిపుట్టు పాత్రికేయులపై చిందులు వేయటంతో పాటు కళాశాల పాఠశాలలో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయకపోవడంపై ప్రశ్నించిన విలేకరులపై దురుసుగా ప్రవర్తించారు. ప్రిన్సిపాల్ పొంతన లేని సమాధానం చెప్పడంతో వివిధ పత్రికల్లో వచ్చిన వార్త కథనాలకు సంబంధించిన పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సస్పెన్స్ వేటు వేశారు. ప్రాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి విచారణలో మెనూ సక్రమంగా జరగటం లేదని తేలడంతోనే ఏకలవ్య ప్రిన్సిపల్ కేశవరావును సస్పెండ్ చేసినట్లు ఏ.టి.డబ్ల్యూ కె స్వర్ణలత వివరణ ఇచ్చారు.

అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఎం.హేమ అనే మహిళ 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. గర్భిణీ హేమకు పురిటి నెప్పులు రావడంతో 108 ఫోన్ చేయగా అంబులెన్స్ వచ్చి ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నం చేయగా పురిటి నొప్పులు ఎక్కువగా వచ్చి అంబు లెన్సులోనే ప్రసవం జరిగి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది రాము, చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఇందిర, ఆశ లక్ష్మి ఉన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - నక్కపల్లి,: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఐ విభూషణరావు అన్నారు. నేరాలపై ఎస్ఐ అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ మేరకు మండలంలో శుక్రవారం జానక య్యపేట హైస్కూల్‌ను ఎస్.ఐ. సందర్శించి మాట్లాడారు. మహిళలపై లైంగిక వేదింపులు, అత్యాచారాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సూర్యప్రకాశరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణానికి చెందిన వ్యాపారి మద్దూరి సూర్యప్రకాశరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాకినాడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పిసిసి జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సమక్షంలో సూర్యప్రకాశరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సూర్యప్రకాశరావుకు పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లంరాజు, మారుతి నారాయణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలంధ్ర - అచ్యుతాపురం: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా తయారు చేసిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమలంలో యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు మద్దిల నానాజీ , గౌరవ అధ్యక్షులు కె.మహిమరావు, జిల్లా కార్యదర్శి జి ఎస్ ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటప్పారావు, మండల కార్యవర్గ సభ్యులు ఈ.అరుణ, జి.నీరజ, కె.పారిజాతం, ఎస్.ఝాన్సీ, ఆర్.రవివర్మ, టి.సత్యనారాయణ, ఎస్.సలీమ్, కె.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు అండగా వినయ్

విశాలాంధ్ర - పద్మనాభం: విజయనగరం ఎం.ఆర్ కాలేజ్‌లో డిగ్రీ చదువుతున్న 13 మంది బ్లైండ్ స్టూడెంట్ పరీక్షలు రాయడానికి సహాయం కావాలని ఏసుబాబుని సంప్రదించగా తను పద్మనాభంకి చెందిన ఎన్‌జీఓ మొకర వినయ్‌కి విషయం తెలిపారు. వెంటనే తన స్నేహితులతో మాట్లాడి ప్రతి స్టూడెంట్‌కి ఒక హెల్పర్ చొప్పున పంపించి పరీక్షలను రాయించారు. దీంతో వినయ్ స్పందించిన తీరుపై వారు హర్షం వ్యక్తం చేశారు.

డిప్యూటీ డీఈఓకు ఘన సత్కారం



విశాలాంధ్ర - యస్.రాయవరం: ఇటీవల ఎలమంచిలి డివిజన్ డిప్యూటీ డీఈవోగా నియమితులైన పెన్నాడ అప్పారావును ఉపాధ్యా యులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రమణారావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాధారణ ఉపాధ్యాయుడు నుండి అంచలంచెలుగా ఎదు గుతూ డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులవడం హర్షనీయ మని ప్రధానోపాధ్యాయుడు రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీను, కుసుమకుమారి, లలితాంబ, జి.ప్రకాష్, ఆర్.అప్పలనాయుడు, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారుల చేతిలో ప్రభుత్వ భూములు



విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లాలో అధికార పార్టీ నాయకులు, రియల్టర్లు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా చేస్తున్నారని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చోడవరం నుండి లక్ష్మీపురం రోడ్‌లో రెవెన్యూ సర్వే నెంబరు 12, 12/2, 12/ 6, 14లో ఉన్న ఎ.3-87 సెం. భూమిని కొనుగోలు చేసిన రియల్టర్లు, దాంట్లో సుమారు ఎ.1-30 సెంట్లు ప్రభుత్వ భూమిని, రోడ్డును కలుపుకొన్నారాన్నారు. చేతికి మట్టి అంట కుండా రెవెన్యూ అధికారుల చేతనే లే అవుట్ వేయించి, మార్కింగ్ రాళ్ళు రాతి అమ్మకాలు జరుపుకుంటున్నారని తెలిపారు. నిద్ర నటిస్తున్న రెవెన్యూ అధికారులు కబ్జాదారుల కొమ్ము కాస్తూ ప్రజల నుండి అందుకున్న ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్నారన్నారు. స్థానిక శాసనసభ్యుడు చోడవరం నియోజకవర్గం ప్రభుత్వ అధికారులు తో కుమ్మకై నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములను అప్పగించేస్తున్నారని అన్నారు. చోడవరం నుండి లక్ష్మీపురం రోడ్‌లో అక్రమంగా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమి ఎకరా 20 సెంట్లు రక్షించాలని డిమాండ్ చేశారు.

మద్యపాన నిషేధం ఎక్కడ....?

విశాలాంధ్ర - విశాఖ: అధికారంలోకి రాగానే దశలవారీగా సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తామని గద్దెనెక్కిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాటి వాగ్దానాన్ని అమలు చేయకపోగా ఇంకా మద్యాన్ని పెంచి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎండి బేగం విమర్శించారు. మద్యాన్ని నియంత్రిస్తామన్న ఎన్నికల వాగ్దానాన్ని తుంగలో తొక్కిన జగన్మోహన్ రెడ్డి విధానాలను నిరసిస్తూ శుక్రవారం హెచ్.బి కాలనీలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ అధికారంలోకి రాగానే మహిళల పుస్తెలతాడులు తెంపే మద్యాన్ని నియంత్రిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారం చేపట్టిన తరువాత మదలి నియంత్రణ అటుంచితే మద్యాన్ని ఏరులై పారిస్తూ పరిపాలన సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి మహి ళలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవుడమ్మ, అరుణ, కె.రజని, బి.పుష్పలత, భారతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రవ్యాప్తంగా మద్యపాన నిషేధం చేయాలని మహిళా సమాఖ్య డిమాండ్ చేసింది. ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో గల ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం సిఐకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పరమేశ్వరి మాట్లాడుతూ. అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా మద్యపాన నిషేధం చేస్తానని జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడం తిప్పి మహిళలోకాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేయకపోవడం వలన కుటుంబాలలో వివాదాలకు కారణం అవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకులు కనకమహాలక్ష్మి, రమ్యకృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాధవదారలో సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖ: సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మాధవధార 48 బస్టాప్ జంక్షన్ వద్ద పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కోన గోపాలం పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ ఉత్తర నియోజకవర్గం కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ భూమి లేని నిరుపేదల కోసం దేశవ్యాప్తంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి కొన్ని వేల ఎకరాల భూమిని అణగారిన వర్గాల ప్రజలకు పంచిన ఘనచరిత్ర సీపీఐకి మాత్రమే దక్కుతుందని అన్నారు. ఒకవైపు కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి వాటిని విస్మరించడమే కాకుండా దేశ ఆర్థిక రంగానికి వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ మిత్రులైన అంబానీ, అదానీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ఈ దేశ ప్రజల మధ్య మతం పేరుతో, ప్రాంతాల పేరుతో, భాష పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతోందని అన్నారు. రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసి అవినీతి ప్రభుత్వంగా పేరును మూటగట్టుకుని పరిపాలన సాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉత్తర నియోజకవర్గ సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణ రావు, మాధవధార శాఖ కార్యదర్శి ఎస్.గౌరీ శంకర్, కంచరపాలెం శాఖ కార్యదర్శి వాసుపల్లి నల్లయ్య, పార్టీ సభ్యులు నంబల ఉమామహేశ్వరరావు, సనపల గాంధీ సంతోష్, కుమార్ అప్పారావు, శివ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నగర సమగ్ర ప్రగతికి కృషి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు సమిష్టిగా పనిచేస్తున్నామని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ తెలిపారు. శుక్రవారం జీవీఎంసీలో 2023 సంవత్సరంలో సాధించిన ప్రగతిపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్‌తో కలిసి వారు మాట్లాడారు. విశాఖ నగరంలో ఎకో వైజాగ్ అనే బృహత్తర కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రవేశపెట్టిందని కాలుష్య నియంత్రణకు అనేక కార్యక్రమాలు చేపడు తున్నామని తెలిపారు. విశాఖ నగర అభివృద్ధిలో భాగంగా గడిచిన 2023 - 24 సంవత్సరంలో రూ.205 కోట్లతో 97 పనులు చేపట్టామని అందులో 32 పనులకు గాను రూ.70 కోట్ల నాలుగు లక్షల రూపాయలతో పూర్తి చేశామన్నారు. జీవీఎంసీలో 25 ప్రధాన రోడ్లు విస్తరణ చేపడుతున్నామన్నారు. 8 ప్రధాన పార్కులను ఆధునికరించామని, 7 ఫౌంటెన్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

అంగన్వాడి కార్మికులకు మద్దతుగా ఏఐటీయూసీ, సీఐటీయూ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: కనీస వేతనాలు, గ్రాట్యుటీ, ఇతర సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద అంగన్వాడి రిలే నిరాహారదీక్ష శిబిరానికి చేరుకొని వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు వై. ఎన్.భద్రం, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ, సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు అంగన్వాడీ అక్క చెల్లెమ్మలకు అవాస్తవాలు చెప్పడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్, రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ, కోరుబిల్లి శంకరరావు, ప్రజా సంఘాలు నాయకులు కె.వి.రమణ, గంట శ్రీరామ్, అల్యూమినియం వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పెంటకోట ప్రసాద్, ముప్పిడి రామచంద్రరావు, అనీష్, చిన్ని, కరణం మాణిక్యాలరావు, శ్రీరామ అబ్బులు తాకాస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా వి.టి హైస్కూల్ సూపర్ ప్లాటినం వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించేదిగా విద్యా విధానం ఉండాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సి.వి.రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం సీతంపేటలో వి.టి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన పాఠశాల 77వ వసంతాల సంబరాలు మెగా జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రతీ వ్యక్తి అభ్యున్నతికి వునాది రాయిగా నిలుస్తుం దన్నారు. మారుతున్న కాలానికి అనుగు ణంగా పారిశ్రామిక ప్రగతికి భాగమయ్యే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రముఖ న్యాయవాది పి.వి నారాయణ రావు మాట్లాడుతూ విద్యతో పాటు విలువలను నేటి తరానికి అందించడంలో వి.టి స్కూల్ ముందుండన్నారు. ఈ పాఠశాల నుంచి విద్యాభ్యాసం పూర్తిచేసి నేడు దేశ,విదేశాలలో ఎందరో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారని పాఠశాల ప్రిన్సిపాల్ పి. ఎస్,రావు, పాఠశాల కరస్పాండెంట్ పి.రమ ణ రావు చెప్పారు. శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు పి.లక్ష్మి, పాఠశాల సిబ్బంది తది తరులు పాల్గొన్నారు. విద్యలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

ఆడుదాం ఆంధ్రలో అపశృతి

విశాలాంధ్ర - చింతపల్లి: వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. క్రీడా మైదానాలు లేకుండా ఆటలు ఆడించడం వల్ల ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. లోతుగెడ్డ పంచాయతీకి సంబంధించి క్రికెట్ పోటీలను గొడ్డు గుర్రాల మెట్ట సమీపంలోని కాలువ గట్టును ఆనుకొని ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్వాహకులు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న క్రమంలో బంధబయలు గ్రామానికి చెందిన గొల్లూరి పూర్ణారావు (24) క్రికెట్ బంతిని పట్టుకునే ప్రయత్నంలో పక్కనే ఉన్న కాలువను గ్రహించక ప్రమాదవశాత్తు అందులో పడ్డాడు. దీంతో ఆ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హుటాహుటిన ఆ యువకుడిని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఆయనను చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ యువకును పరిస్థితి నిలకడగా ఉందని స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి రమేష్ తెలిపారు.

కొనసాగుతున్న ఆస్తిపన్ను వసూళ్లు

విశాలాంధ్ర - గాజువాక: జీవీఎంసీ పరిధిలో గల జోన్ 6 గాజువాకలో జీవీఎంసీ రెవెన్యూ విభాగం అధికారులు ఆస్తి పన్ను వసూళ్లలో తమ దూకుడు కొనసాగిస్తున్నారు. జీవీఎంసీకి ఆదాయాన్ని తెచ్చి పెడుతున్నారు. పన్ను వసూళ్ల రెవెన్యూ విభాగం వారిచే శుక్రవారం 50, 58, 65 వార్డుల్లో రూ.61,37,269 ఆస్తి పన్నును శ్రావణ్ షిప్పింగ్ కార్పొరేషన్ నుండి, వైజాగ్ ప్రొఫైల్స్ నుండి రికార్డు స్థాయిలో పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా వసూలు చేసిన చెక్కులను జోనల్ కమిషనర్ పి.సింహాచలంకు అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, ఆర్వోలు ఎం.శ్రీకాంత్, కే.శివ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డి మోహన్, సుభాన్ సయ్యద్‌లు పాల్గొన్నారు.

జిల్లాలో 11,622 మందికి విద్యా దీవెన

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: జగనన్న విద్యా దీవెన క్రింద అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11,622 మంది విద్యార్థులకు చెందిన రూ.5,65,09,829 నిధులు సంబంధిత విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చెప్పారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం బిడ్డ పుట్టిన దగ్గర నుండి విదేశీ విద్య వరకు వివిధ పథకాలు అందజేయడం ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. జిల్లాలో 390 మంది ఎస్.సి విద్యార్థులకు రూ.28,27,919లు, 9,669 మంది ఎస్.టి విద్యార్థులకు రూ. 4,40,04,610లు, 1,173 మంది బి.సి విద్యార్థులకు రూ. 71,70,505లు, 108 మంది ఇ.బి.సి విద్యార్థులకు రూ. 8,32, 914లు, 233 మంది కాపు విద్యార్థులకు రూ.12,82,502లు మంజూరయ్యాయి.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ సన్నాహక సమావేశం

విశాలాంధ్ర - గొలుగొండ: సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సీఎం జగన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని, సీఎం జగన్ రుణం తీర్చుకోలేనిదన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: ప్రసవాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేటట్టు చూడాలని వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. కే.కోటపాడు సీహెచ్‌సీని శుక్రవారం ఆయన తనిఖీ చేసి వార్డులు పరిశీలించారు. స్థానికంగా అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కేసులు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స చేయటానికి చర్యలు తీసుకోవాలన్నారు. కష్టతరమైన గర్భిణీలను గుర్తించి ముందుగా ఆసుపత్రికి తీసుకురావలసిందిగా ఆయాలను ఆదేశించాలన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండే సుఖప్రసవాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో సూపరిండెంట్ శ్రీలక్ష్మి, వైద్యులు శ్రీనివాసరావు, రెడ్డి రమ తదితరులు పాల్గొన్నారు.

భీమిలి పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి పాస్టర్స్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు బీపీఎఫ్ఎస్ అధ్యక్షులు బిషప్ డా. మోహన్ కుమార్ కాటన్ ఆధ్వర్యంలో స్థానిక సంగివలస అపార్ట్మెంట్‌లో ఘనంగా జరిగాయి. సీసీడీఎం డైరెక్టర్ బిషప్ ఎం.మోహన్‌రావు. రెవరెండ్ డా కే.కుమార్ రాజు దైవ సందేశాలను ఇచ్చారు. ఏపీ బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు బిషప్ యెజ్జల బాలరాజు, సెయింట్ పీటర్స్ చర్చ్ కాపరి రెవరెండ్ గోవాడ ప్రభు దేశాయ్, మధురవాడ ఫెలోషిప్ సెక్రటరీ బర్ణబాస్ పట్నాయక్, బాప్టిస్ట్ చర్చి సెక్రటరీ రేవ్ జేమ్స్ బిల్లీ క్రిస్మస్ గ్రీటింగ్స్ అందించారు. కమిటీ సేవకులు పిఎం జాకబ్ సంతోష్ పాల్, పాట ప్రసాద్, జాషువా, రమణ, జడువా బాబు, రెవ డిజే ప్రశాంత్ కుమార్, బర్ణబాస్, సువార్త రాజు, జోసెఫ్ అజరయ్యా, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE
VII SPECIAL MAGISTRATE
AT VISAKHAPATNAM
C.C. No. 3242/2023
Between
Sayyapureddy AppaRao ...... Complainant
And
Pemmaraju Savitri .... Accused
NOTICE TO THE ACCUSED
To,
Pemmaraju Savitri, W/o.PVSN Rao Hindu.aged 61 years, Bualaunge thai spa, The Land mark building, 3rd floor, opp-kalyan jewellery, Asila metta, Visakhapatnam-03
Please take notice that the above Case filed against you and the above Case. stands posted to 19-01-2024. You are hereby summoned to appear either in person or through an Advocate in the above mentioned Honourable Court at 10.30 A.M. on 19-01-2024 .failing which the matter will be heard and decided in your absence.
(By Order of the Court)
Visakhapatnam
Aspana SrinivasaRao.BA.LLB.
L.SATYA RAO.MBA.BL.
Advocates for Complainant
D.NO.31-8/48, ALLIPURAM,
Near Neelamma Vepachettu,
Visakhapatnam-04.
Ph.No. 0891-2720655(Off),
9490557498

పెందుర్తిలో కమేలా ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తిలో కమేలా ఏర్పాటు చేసి మాంసం విక్రయిదారులకు వెసులుబాటు కల్పించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మాంసం విక్రయదారులతో కలిసి శుక్రవారం ఉదయం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ సహా జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సఫీ మాట్లాడుతూ గతంలో హనుమంతవాక కూడలిలో ఉన్న కమేలాను మారికవలస ప్రాంతానికి తరలించడంతో మాంసం విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. అంత దూరం నుండి స్టాంపు వేయించుకొని రావడానికి చాలా సమయం పట్టడంతో వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పెందుర్తి ప్రాంతంలో కమేలా ఏర్పాటు చేసి వర్తకులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మిజోరాం గవర్నర్ హరిబాబుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ మిజోరాం గవర్నర్ హరిబాబు కు విశాఖ విమానాశ్రయం లో శుక్రవారం బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కలకత్తా నుండి విశాఖ చేరుకున్న ఆయన్ని విమానాశ్రయంలో బీజేపీ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్ మార్గం నుండి నివాసం కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రోటోకాల్ ప్రతినిధి బాల రాజేశ్వరరావు, నాగేంద్ర, జీ.సి.నాయుడు, యస్. వి. యస్. ప్రకాష్ రావు, ఏ కేశవ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

పివిటిజిలకు ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం ఫలాలు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పి ఎం జన్మన్) పథకం ఫలాలను పివిటిజి గిరిజనులకు అందించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ స్పష్టం చేసారు. శుక్రవారం స్పందన అనంతరం ఐటిడి ఏ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో పి ఎం జన్ మన్ పథకం అమలుపై సమావేశం నిర్వహించారు. పి. ఎం. జన్ మన్ పథకంపై అధికారులకు అవగాహన కల్పించారు. ఆయా శాఖల అధికారులు నిర్వహించ వలసిన విధులు, బాధ్యతపై లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేసారు. పివిటిజి గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్తు, వైద్య సేవలు, టెలికం సేవలు, విద్యా సదుపాయాలు, పోషకాహారం వంటి వసతులు సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డి.అర్. ఓ .వివి రమణఎసిసి వివి ఎస్ శర్మ, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ప్రసాదంకు లక్ష విరాళం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిత్యాన్న దాన ప్రసాదంకు ఇబ్రహీంపట్నం హైదరాబాద్ కు చెందిన దువ్వలపాటి శ్రీనివాసరావు సౌమ్య దంపతులు స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు ఒక లక్ష రూపాయలు నగదు రూపంలో విరాళంగా పి ఆర్ ఓ ఆఫీస్ నందు సహాయ కార్య నిర్వహణాధికారి పాలూరి నరసింగ రావు, పి ఆర్ ఓ నాయుడు లకు అందజేశారు. వీరికి దాతల మర్యాదల ప్రకారం స్వామివారి అతిశీఘ్ర దర్శనం చేయించి, అనంతరము వేద పండితులచే ఆశీర్వచనం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పర్యవేక్షణ అధికారి పిల్లా శ్రీనివాసరావు అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, నగదు, చెక్కు , డిడి రూపేణావిరాళం ఇచ్చినా సంబంధిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి ఎస్. శ్రీనివాసమూర్తి పెర్కోన్నారు.

కేజీబీవీని సందర్శించిన ఐఎన్ఎస్ నేవీ

విశాలాంధ్ర - భీమిలి: భీమునిపట్నం మండలం కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఐఎన్ఎస్ కళింగ నేవీ అధికారుల కుటుంబం సందర్శించారు. వైజాగ్ వాలంటీర్స్ సతీష్ టీమ్ ఆధ్వర్యంలో నేవీ అధికారుల కుటుంబం సి ఓ భార్య నుపూర్ పటేల్, సీఈ భార్య పార్వతి, అమృత, ప్రాతిమ విద్యార్థినులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ స్పోర్ట్స్ మెటీరియల్ ఆనందపురం, భీమిలి కస్తూరీబా స్కూల్స్ విద్యార్థినులకు ఇచ్చారు. విద్యాలయం ప్రిన్సిపాల్ కుమారి గంగ గారు నేవీ అధికారుల కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎపిసి శ్రీనివాస్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఇటీవల వైసిపి నుంచి జనసేనలోకి చేరిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ను శుక్రవారం సాయంత్రం శివాజీ పార్క్ దగ్గర ఉన్న ఆయన కార్యాలయంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకొని శాలువాతో సత్కరించారు. ఉత్తరాంధ్ర ప్రజల పౌరుషం చాటే విధంగా వైసీపీ నుంచి బయటకు వచ్చి మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందిస్తూ సత్కరించారు. అనంతరం రామ్ మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ ను పరిపాలనా రాజధాని పేరుతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుందని ఆరోపించారు. వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కు జీవీఎంసీ మేయర్ పదవి ఇస్తానని చెప్పి.. మాట తప్పారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలను చీపురు పుల్లల మాదిరిగా వాడుకొని.. వైయస్ జగన్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుతంత్రాలు పన్నినా రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం - జనసేన పార్టీ కూటమి 175 కు 175 స్థానాల్లోనూ పూర్తి మెజార్టీ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాయన సునీల్, ధూళి రఘు, దూళి ఉమా తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడు తైలం సత్యనారాయణ మృతి

విశాలాంధ్ర - దేవీపట్నం: దేవీపట్నం మండలంలో ఆంధ్రభూమి దిన పత్రికలో సుమారు ముప్పై ఏళ్ళు పాటు పాత్రికేయుడిగా పనిచేసిన దేవీపట్నం వాసి తైలం సత్యనారాయణ శుక్రవారం మృతి చెందారు. ఎన్నో సామాజిక రాజకీయ కోణాల్లో తనదైన శైలీలో కధనాలు రాసి జనాల్లో సామాజిక స్పృహను నింపారు. వారు కుటుంబంలో సోదరుడు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక నాయకుడుగా పేరుగాంచారు. ఆయనకు భార్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. ఆయన మృతి కి పాత్రికేయ మిత్రులు రాజకీయ నాయకులు ఘన నివాళులు అర్పించారు. రంప చోడవరం మాజీ టిడిపి శాసన సభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు, రమేష్, వంతల రాజేశ్వరి సంతాపం తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - నక్కపల్లి: పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులకు వెళ్ళేందుకు ప్రోత్సహించే విద్యా దీవెన సకాలంలో విద్యార్థులకు అందజేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు సిద్ధపడి ఉండాలని రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. విద్యా దీవెన కార్యక్రమంలో భాగంగా స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, అయినంపూడి మణిరాజు, గౌడుగుల బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: నగర పరిధిలోని చినగదిలి వద్ద ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల ఉన్న వీవీ ప్యాట్లను, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఆయన వెంట వివిధ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఏషియన్ పెయింట్స్ అల్టిమా ప్రొటెక్ నూతన టీవీసీ

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ఏషియన్ పెయింట్స్ విప్లవాత్మకమైన బైయటి గోడ పెయింట్, అల్టిమా ప్రొటెక్ అనేది అల్టిమేట్ 'లామినేషన్ పెయింట్'గా నిలుస్తుంది, ఇది భారీ వర్షం, ఎండ మరియు ధూళి నుంచి చాలా జాగ్రత్తగా కాపాడుతుంది. ఈ కొత్త ప్రకటనతో, అల్టిమా ప్రొటెక్ ఉత్తమ లామినేషన్ పెయింట్ అనే అంశాన్ని ఏషియన్ పెయింట్స్ బలపరిచింది. ప్రముఖ దక్షిణాది నటుడు మరియు హాస్యనటుడు సతీష్ ముత్తుకృష్ణన్‌ను 'చంద్రు'గా చూపించిన ఈ ప్రకటన అల్టిమా ప్రొటెక్‌లోని అనూహ్య లక్షణాలను హాస్యభరితంగా చూపుతోంది. ఈ ప్రకటన అత్యాధునిక లామినేషన్ గార్డ్ టెక్నాలజీని కూడా హైలైట్ చేస్తుంది, ఇది వినియోగదారులకు దీనిని ముఖ్య ఎంపికగా మారుస్తుందని ఏషియన్ పెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ సింగల్ చెప్పారు.

ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వానిదే బాధ్యత



విశాలాంధ్ర - పెందుర్తి : అపరిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తే ప్రభుత్వమే బాధ్యత వహించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రాజు అన్నారు. జీవీఎంసీ 95 వ వార్డు పరిధి చీమలా పల్లి డంపింగ్ యార్డ్ వద్ద మునిసిపల్ పారిశుద్ధ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 5వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే ఐదేళ్ల బట్టి కాలయాపన చేశారని విమర్శించారు. కరోనా సమయంలో కూడా ప్రజా ఆరోగ్యం కోసం ఎంతో సేవ చేసిన పారిశుధ్య కార్మికులను ఇలా రోడ్డు ఎక్కించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

రక్తహీనత నివారణకు చర్యలు

విశాలాంధ్ర - గొలుగొండ: రక్తహీనతతో పిల్లలు, గర్భవతులు, బాలింతలు మరణాలు తగ్గించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పనిచేయాలని జిల్లా ట్రాన్స్‌ఫోర్సు డిపిఎంవో డాక్టర్ లూసీ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో కృష్ణా దేవి పేట సబ్ సెంటర్ పరిధిలో రక్తహీనతతో ఉన్న గర్భిణీలను విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి రామచంద్ర, డి పి హెచ్ ఎన్ ఓ నాగమణి, డేటా మేనేజర్ జనార్ధన్, స్థానిక పిహెచ్సి వైద్యాధికారి ఎన్.హరిప్రవీణ్, పీహెచ్ఎన్ సావిత్రి, ఎంపీహెచ్ఓ బివి సత్యనారాయణ, హెచ్వి వరలక్ష్మి ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైట్ కాలర్ నేరాలు తగ్గాయి...సైబర్ క్రైమ్ పెరిగింది

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: గత సంవత్సరంతో పోలిస్తే నేరాల శాతం 30శాతం తగ్గాయని, సైబర్ క్రైమ్ బాగా పెరిగిందని సీపీ డాక్టర్ రవిశంకర్ వెల్లడించారు. అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర కీలకమని అన్నారు. శుక్రవారం నగరంలోని పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరములో జరిగిన మీడియా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ హత్యలు, కిడ్నాప్, ఎటెంప్ట్ రేప్, వైట్ కలర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ క్రైమ్ కొంత మేర తగ్గాయని చెప్పారు. అయితే సైబర్ నేరాల శాతం గణనీయంగా పెరిగిందని, పెరగడానికి గల కారణాలను ఆయన వివరించారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పంథా అమలు చేస్తూ ఎస్ఎంఎస్ లింకులు ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఎకౌంట్లో డబ్బులు కూడా ట్రాన్ఫర్ చేస్తూ ఫ్రీజ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చేస్తున్నారని తెలిపారు. డబ్బులు పోగొట్టుకున్న వాళ్ళు మా మీద తీవ్ర వత్తిడి తెస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 2022లో 4494 ఉన్న రోడ్డు ప్రమాదాలు, 2023లో 3513 నమోదయ్యాయని తెలిపారు. హత్య , హత్యాయత్నాలు తగ్గు ముఖం పట్టాయని, 2023లో కేవలం 27 హత్య కేసులు మాత్రమే చోటు ' చేసుకున్నాయని తెలిపారు. క్షణిక ఆవేశం, అక్రమ సంబంధాలు కారణంగానే హత్యలు జరుగుతున్నట్టు ఆయన అభిప్రాయపడ్డారు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న నాన్ బెయిల్ బుల్ వారెంట్స్ పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, ప్రక్క రాష్ట్రాలలో ఉన్నవారిని కూడ గుర్తించి 1018 వారెంట్స్ జారిచేయగా 820 వారెంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న వివిధ నేరాలకు సంబంధించి తగ్గుముఖం పట్టాయని తెలిపారు. 2023లో చిన్నారులపై జరిగిన లైంగిక దాడులకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నేరస్తులను నాయస్థానంలో హాజరుచేయడం జరిగిందన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో హద్దు మీరితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డీసీపీలు శ్రీనివాసరావు, ఆనంద రెడ్డి, ఏడీసీపీలు, ఎసిపిలు పాల్గొన్నారు.

పథకాల అమలుకు ప్రత్యేకాధికారుల నియామకం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణ, మరింత పటిష్టంగా అమలు చేసే నిమిత్తం ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఆయా సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, అవగాహన సదస్సులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలోని 11 మండలాలకు వివిధ శాఖల ఉన్నతాధికారులను ప్రత్యేక అధికారులగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పద్మనాభం - జి. సూర్యప్రకాశ రావు - జిల్లా పౌర సరఫరాల అధికారి, భీమునిపట్నం - ఎస్. భాస్కర రెడ్డి - ఆర్డీవో, భీమిలి, ఆనందపురం - టి. సీతారా మ్మూర్తి - ప్రత్యేక ఉప కలెక్టర్, విశాఖపట్నం రూరల్ - జీవీఎస్ఎస్ రామమోహన్ రావు - ప్రత్యేక ఉప కలెక్టర్, సీతమ్మధార - చక్రవర్తి - డీపీఓ, జీవీఎంసీ, మహారాణిపేట - చందిక - డీపీవో, జీవీఎంసీ, గోపాలపట్నం - పి. శేషశైలజ - ప్రత్యేక ఉప కలెక్టర్, ములగాడ - టి. ప్రవీణ - జిల్లా కో-ఆపరేటివ్ అధికారి, గాజువాక - డి. లక్ష్మారెడ్డి - ఎస్టేట్ అధికారి, వీఎంఆర్డీఏ, పెదగంట్యాడ - వి. సన్యాసిరావు - అడిషనల్ కమిషనర్, జీవీఎంసీ, పెందుర్తి - డి. హుస్సేన్ సాహెబ్ - ఆర్డీవో, విశాఖపట్టణంలను నియమించారు.

18వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో అంగన్వాడీల ఉద్యమం జోరందుకుంది. అంగన్వాడి సమ్మె 18వ రోజుకు చేరుకుంది. అయినప్పటికీ ప్రభుత్వం నుండి ఏ స్పందన లేకపోవడంతో తమ ఆక్రోసాన్ని ఆవేదనను తెలియజేయడం కోసం అంగన్వాడీలు విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఇంటిని శుక్రవారం ఉదయానికే ముట్టడించారు. సుమారు రెండు గంటల పాటు ధర్నా చేసిన అనంతరం ఎంపీ ధర్నా వద్దకు వచ్చారు ఎంపీకి యూనియన్ అధ్యక్షురాలు వై.తులసి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ స్పందిస్తూ, అంగన్వాడి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని, సమస్యల్ని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, యూనియన్ గౌరవ అధ్యక్షురాలు పి.మణి, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శోభారాణి, ఏఐటీయూసీ యూనియన్ నాయకురాలు ఆర్ శ్యామల, ఐఎఫ్‌టియూ యూనియన్ నాయకురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: అంగన్వాడి వర్కర్స్ ఆయాలు మినీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో 18వ రోజు అంగన్వాడిల నిరవధిక సమ్మె జరిగింది.. వీరికి మద్దతుగా సిఐటియు రంపచోడవరం జిల్లా కార్యదర్శి బి.నిర్మల కుమారి, ఉపాధ్యక్షురాలు కే రాణి మద్దతు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నిర్మల కుమారి, ఉపాధ్యక్షురాలు రాణి మొదటగా నిరాహార దీక్ష చేపడుతున్న అంగన్వాడీలకు పూలమాలలు వేసి నిరాహార దీక్షలో కూర్చోబెట్టడం జరిగింది. ఈ ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నిర్మల కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పెడ చెవిన పెట్టి నీరు గార్చే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, ఆయాలు, మినీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగవరం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేపట్టిన రాష్ట్రవ్యాప్తంగా సమ్మె శుక్రవారంతో 18వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సారపు సత్యనారాయణ అమ్మ, పార్టీ నాయకులు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు 26 వేల రూపాయలు జీతం చెల్లించాలని, రిటైర్మెంట్ అనంతరం గ్రాడ్యుటీ 5

లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కె వెంకటేశ్వర్లు దొర, సారపు పోతురాజు దొర, సిఐటియు మండల కార్యదర్శి కొర్రపు రాణి, యూనియన్ మండల అధ్యక్షురాలు కే నాగ దేవి, ఐసిడిఎస్ సెక్టార్ నాయకులు శిరీష, కాయమ్మ, సోమాలమ్మ, మండలములోని అందరూ అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

పద్మనాభం: మండలంలోని పద్మనాభం తాసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం 18వ రోజు జరిగిన నిరవధిక సమ్మె దీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభం అయింది. సాయంత్రం నాలుగు గంటల వరకు, వినూత్నరీత్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు దీక్ష కొనసాగిస్తామని కే పద్మవతి అన్నారు. ప్రభుత్వం మొండివైఖరి ఆపి చర్చిలకు వచ్చి మా సమస్యలను పరిష్కారం చేయాలని లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. జీతం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలని మా న్యాయమైన కోర్కెలను పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మి శ్రీదేవి, ధనలక్ష్మి ,నూర్జహాన్ ,తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంపై విరుచుకు పడ్డ సినీ నిర్మాత నట్టి కుమార్

విశాలాంధ్ర - చోడవరం : అధికార వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఉచిత పథకాలతో సోమరితనం అలవాటు చేశారని ప్రముఖ సినీ నిర్మాత నట్టి కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక పూర్ణా థియేటర్ ఆవరణలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో నట్టి కుమార్ మాట్లాడుతూ ఒక్కసార0టూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపు పాలన సాగిస్తోంది అన్నారు. తెలుగుదేశం జనసేన కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని, సామాజిక స్పృహ కలిగిన నాయకులను మాత్రమే ఈ సారి ఎన్నుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. టిడిపి, జనసేన కార్యకర్తలు పోలింగ్ బూత్ వరకు ఓటరును తీసుకువెళ్లాలని, గెలుపు దిశగా పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చారో చెప్పాలని సవాల్ విసిరారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇద్దరు మంత్రులు వున్నప్పటికీ అభివృద్ధి లేదని, అధ్వాన్న రోడ్లుతో ప్రజల నడ్డి విరుగుతోందన్నారు. స్వంత బాబాయిని ఎవరు చంపారు పైకి తెలియని మిస్టరీగా ఉంచారన్నారు. విశాఖలో 500 కోట్లు పెట్టి నిర్మిస్తున్న బంగ్లా, ఎవరి కోసం నిర్మిస్తున్నారని చెప్పాలన్నారు. వ్యూహం సినిమా నేనెవరిని ఆపమని గాని చెప్పలేదని, కోర్టు ఆపిందని అన్నారు.

జీవీఎంసీ కార్మికుల సమ్మెకు జనసేన మద్దతు

విశాలాంధ్ర - సాగర్‌నగర్: గ్రేటర్ విశాఖ నగర పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం నెరవేర్చాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ మద్దతు తెలిపింది. జనసేన భీమిలి ఇన్‌చార్జి సందీప్ పంచకర్ల మాట్లాడుతూ కార్మిక లోకానికి అండగా ఉంటామని సీఎం మాయ మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. హామీలను విస్మరించిన ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని అన్నారు. జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో సీఎం ఇంట్లో ఉంటే జీవీఎంసీ ఇతర మున్సిపల్ సిబ్బంది ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా పనిచేశారన్నారు. కార్యక్రమంలో జివియంసి కార్మికులు, టీడీపీ 8వ వార్డు సెక్రటరీ దొరబాబు, జనసేన పార్టీ, టీడీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీకి తోట నగేష్ రాజీనామా

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: బిజెపికి రాజీనామా చేస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు తోట నగేష్ తెలిపారు. విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్ర వారం జరిగిన మీడియా సమావేశంలో తోట నగేష్ మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ కాలం పని చేసాను అన్నారు. గతంలో విశాఖ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పని చేశాను అన్నారు. పాయకరావు పేట నియోజక వర్గంలో 2004 నుంచి ఇరిగేషన్ కింద 29 వేల ఎకరాలకు సాగు నీరు అందేలా కృషి చేశాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ హయాంలో 2019 సంవత్సరంలో బీజేపీలో చేరాను అని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కమిటీలో నేతలకు సమ న్యాయం జరగలేదన్నారు. స్థానిక సమస్యల మీద ఉద్యమం కోసమే బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యుడు పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.

పేరుకుపోతున్న చెత్తా చెదారం

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో సాగర్ నగర్ నుండి బీచ్ రోడ్ వెళ్లే మార్గంలో గత నాలుగు రోజుల నుంచి రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోతోంది. గత నాలుగు రోజుల నుంచి పారిశుధ్య కార్మికులు సమ్మె నిర్వహించడంతో పారిశుధ్యం రోడ్లపైకి రావడంతో పాదచారులు, వాహనదారులు స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి పరిస్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆంజనేయస్వామి ఆలయానికి మైక్‌సెట్ వితరణ

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఖండివరం గ్రామంలో టీడీపీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు ఆంజనేయ స్వామి దేవాలయానికి మైక్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా పలువరు నాయకులు ప్రసాదరావు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, టీడీపీ అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, దోకాల అప్పలనాయుడు, సింగంపల్లి శ్రీరామ్మూర్తి, సింగంపల్లి శ్రీనివాస్, గుల్లిపల్లి వరాహమూర్తి, దోకాల ప్రసాద్, శిరంరెడ్డి వరాహమూర్తి, పంచాద వరాహమూర్తి, రెడ్డి రాము, కొల్లి నగేష్, వంటాకు కుమార్, దోకల రామలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఖండివరం, ఎల్బీ పట్నం గ్రామాలలో చీడికాడ వైద్యాధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ గ్రామంలో ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఖండివరంలో 15, యల్బి పట్నం గ్రామంలో 7గురు రోగులను పరీక్షించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏయన్‌యం నాగలక్ష్మి, యంనిహెచ్‌సి యం.వరలక్ష్మి ఆశ వర్కర్ డి.పంపుర్లు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల దీక్షలకు సంఘీభావం తెలిపిన సీనియర్లు

విశాలాంధ్ర - చోడవరం: ఏ.పి.భూ హక్కుల చట్టం 27/2023 రద్దు చేసే వరకు పోరాడతామని చోడవరం న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల దేవిడ్ తెలియ జేశారు. ఏ.పి. భూ హక్కుల చట్టం తక్షణమే రద్దు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గడిచిన పది రోజులుగా స్థానిక కోర్టు వద్ద దీక్షలకు దిగిన న్యాయవాదులకు సీనియర్ న్యాయవాది మంథా గౌరీ శంకర్ శుక్రవారం దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రెగుల దేవిడ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరమైన భూ హక్కులను కాలరాసే కొత్త చట్టాలు వలన అమాయక రైతాంగం మోసపోతారు అని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు మంథా గౌరీ శంకర్, సింగ్ లు మాట్లాడుతూ భూ యజమానుల హక్కులను కాలరాసే చట్టాలు, సంస్కరణలు రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గొర్లె కృష్ణ వేణి, జి.వి.సత్యనారాయణ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు జరగకుండా చర్యలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై ఎటువంటి అత్యాచారాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా యస్పి. కె. మురళి కృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్, జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, అనకాపల్లి ఆర్డిఓ చిన్ని కృష్ణ, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, అనకాపల్లి పరవాడ డీఎస్పీలు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అజయ్ బాబు సభ్యులు డిహెచ్ఓ జి.ప్రభాకర్ రావు, విఐపిఆర్ఓ కే.ఇంద్రావతి, డిపిఓ ఆర్.శిరీష రాణి, రేబాక మధుబాబు, ఎం. అప్పలరాజు ఈశ్వరరావు బి.అప్పారావు, జే.తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో స్వర్ణకారుని కుటుంబం ఆత్మహత్య

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఆర్థిక ఇబ్బందులతో జిల్లా కేంద్రంలో స్వర్ణకారుని కుటుంబం ఆత్మహత్య చేసుకున్న సంఘటన దిగ్భ్రాంతి కలిగించింది.ముగ్గురు పిల్లలతో సహా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకోగ, 9 ఏళ్ల చిన్నారి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. స్థానిక పోలీసుల సమాచారం మేరకు, తెనాలి ప్రాంతానికి చెందిన కొడగలి శివరామకృష్ణ(40) భార్య, ముగ్గురు కుమార్తెలతో అనకాపల్లి పట్టణంలోని ఓ రెసిడెన్షియల్ ఫ్లాట్ లో కొంతకాలంగా నివాసముంటున్నారు. స్థానికంగా స్వర్ణకార వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకు వస్తున్న శివరామకృష్ణ కు ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. దీంతో ఫైనాన్సర్లు తీసుకున్న అప్పు చెల్లించమని వేధింపులకు గురి చేయడంతో ఆ బాధ తట్టుకోలేక భార్య మాధవి (38), పిల్లలు కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ధారించుకున్నారు. ఈ నేపథ్యంలో వీరంతా గురువారం రాత్రి సైనేడ్ తాగి ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అప్పటికే భార్య, భర్తతో పాటు కుమార్తెలు వేద వైష్ణవి (15), జాహ్నవి లక్ష్మి(13) మృతి చెందినట్టు పోలీసులు గుర్తించారు. చిన్న కుమార్తె కుసుమ ప్రియ(9) కొన ఊపిరితో ఉండడంతో వెంటనే బాలికను అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నట్టు పోలీసులు తెలిపారు. భార్య భర్త ఇద్దరు పిల్లల మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రాథమికంగా ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అనకాపల్లి టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన పారంపర్య మహా సంఘం సదస్సు

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలోని నిమ్మలగూడెం గ్రామంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆయుర్వేద ప్రాంగణంలో శుక్రవారం రెండవ రోజు పారంపర్య వైద్య మహా సంఘం ఏర్పాటు చేశారు. జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర వైద్య విజ్ఞాన సదస్సు ముగింపు కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన వందలాదిమంది ఆయుర్వేద వైద్యులకు మెమొంటోలు ప్రశంస పత్రాలతో శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఆయుర్వేద వైద్య నిపుణులు మాట్లాడుతూ ఆయుర్వేదం అనేది ప్రపంచ మానవాళికి ఎంతో మేలు చేసే ఔషధ పరిజ్ఞానంతో కూడిన వైద్యమని తెలిపారు. మన చుట్టూ ఉన్న ప్రకృతిలో ఎన్నో మనకు తెలియని వైద్య మూలికలు ఉన్నాయని వాటి గుణాలను తెలుసుకొని ఔషధ తయారీలో వినియోగించడం ద్వారా అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చున్నారు. ప్రముఖ వైద్యులు నెల్లూరు ఆనందయ్య పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు, వేణుగోపాల్ రెడ్డి, ఇండియన్ ఫార్మసీ. గవర్నమెంట్ ఆఫ్ ఇండియన్ ఫార్మసీ రిటైర్డ్ చీఫ్ సూపరెంటెంట్ డాక్టర్ సురేష్ జకోటియ జమాల్ ఖాన్ ప్రాంగణంలో ఉన్నటువంటి ఔషధ మొక్కలను జమాల్ ఖాన్ ద్వారా వాటి వినియోగం అవి తయారు చేసే పద్ధతులను ఔషధాల్లో వాడే వివిధ రకాల చెట్ల బెరడులు వాటిని శుద్ధిచేసి మాత్రలు తయారు చేసే యంత్ర పరికరాలను జమాల్ ఖాన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రముఖ కరోనా వైద్య నిపుణులు ఆనందయ్య, జకోటియ సురేష్, ఆయుర్వేద పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, ఇన్చార్జి సయ్యద్ సుభాని, షేక్ సుభాని, మీడియా ప్రతినిధి కర్ర అనిల్ రెడ్డి,. అనంతరం ఆసుపత్రి సిబ్బంది జమాల్ ఖాన్ను శాలువాలతో గౌరవ సన్మానం చేయడం జరిగింది.

చిరు వ్యాపారులు వారపు సంత షెడ్లను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి :- వారపు సంతలకు వచ్చే చిరు వ్యాపారులు సంత షెడ్ లను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ డీ జీ ఎం అబువ రాజన్ అన్నారు. నాబార్డ్ నిధులు 15 లక్షల రూపాయలు, పంచాయతీ నిధులు 5 లక్షల రూపాయలతో గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు నెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్మించిన 40 దుకాణాల సంత షెడ్ లను నాబార్డ్ ఏజీఎం సమంత్ కుమార్ తో కలసి శుక్రవారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక తహసిల్దార్ లచ్చపాత్రుడు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, వర్తక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేటి జోగేశ్వరరావు, పెదిరెడ్ల బేతాళు దు లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా వారపు సంత స్థలం పెరగకపోవడం వలన రహదారికి ఇరువైపులా దుకాణాలు వేసుకునే చిరు వ్యాపారుల వలన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని తమ దృష్టికి రావడంతో ఆ సమస్యను పరిష్కరించాలనే గిరిజన వికాస్ వ్యవస్థాపకుడు సత్యనారాయణ ఆలోచన మేరకు సంత షెడ్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. 15 లక్షల రూపాయల నాబార్డ్ నిధులను వెచ్చించి ఈ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వాటికి పంచాయతీ నిధులు 5 లక్షల రూపాయలు కలిపి మొత్తం 20 లక్షల రూపాయల నిధులతో ఈ సంత షెడ్ లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, 40 మంది చిరు వ్యాపారులు వీటి ద్వారా ఉపయోగం పొందవచ్చని తెలిపారు. దీనివలన రహదారికి ఇరువైపులా దుకాణాలు వేసుకుని ఇబ్బంది పడే చిరు వ్యాపారులకు ఈ సంత షెడ్ లను కేటాయించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు ఆయన సూచించారు. నాబార్డ్ నిధులతో పూర్తి చేసుకున్న ఈ సంత షెడ్ లను వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని అదే క్రమంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసిల్దార్ లచ్చపాత్రుడు, వర్తక సంఘం నాయకుడు బేతాళుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వీఆర్వో కృష్ణారావు, గిరిజన వికాస్ సభ్యులు పాల్గొన్నారు.

పరవాడలో మండల బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండల పరిషత్ బడ్జెట్ సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్, 2024-25 సంబందించిన అంచనా బడ్జెట్ వివరాలు వెల్లడించారు. అంచనా బడ్జెట్ రూ. 39,41,65000లను సవరణ బడ్జెట్ రూ.40,08,3000ల వివరాలను చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు బూస అప్పలరాజు, బంధం నాగేశ్వరరావు, ఎంపీటీసీలు గొల్లవిల్లి శ్రీనివాసరావు, సప్ప ప్రభ, రొంగలి సునీత, సూరాడ బంగార్రాజు, ఒమ్మి వెంకట్రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గిరి పుత్రులకు భూహక్కు కల్పించిన ఘనత సీఎం జగన్‌దే

విశాలాంధ్ర - హుకుంపేట: జగనన్న పాలనలో అడవిని నమ్ముకున్న గిరి పుత్రులనూ శాశ్వత భూమి హక్కు కల్పించి వారి ముఖంలో ఆనందా న్నింపిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శుక్రవారం హుకుంపే ట నిర్వహించిన సాధికారిక బస్సు యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు బర్మన్ గూడా నుండి భారీ బస్సు యాత్ర ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుకు నియోజకవర్గంలో 39,6 0 0 ఆర్ ఓ ఎఫ్ పత్రలోనూ అందించమన్నారు. నాడు నేడు కార్యక్రమాల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా 39 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సకల సదుపాయాలతో సుందరీక రణగా తీర్చిదిద్దిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. నేడు గిరిజన ప్రాంతంలో ఏ మారు ప్రాం తంలో చూసిన కమ్యూనికేషన్ తో కళకళలాడుతుందని పల్లె నుంచి ఢిల్లీ దాకా నిత్యం తమ కుటుంబ సభ్యులతో మాట్లాడడానికి 200 సెల్ టవర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎం ప్రభుత్వం చేయలేని అంతగా ఒరిస్సాకు ఆంధ్రప్రదేశ్ కు మధ్య 18 బ్రిడ్జిలకు నిధులు ఇచ్చి నిర్మాణాలు చేపట్టిన ప్రభుత్వం మా జగనన్న ప్రభుత్వం అన్నారు.పంచాయితీ కేంద్రాలలో అధికారులు అన్నివేళలా ప్రజలకు అందుబాటు లో ఉండాలని సచివాలయ ఏర్పా టు చేశామని 115సచివాలయా లకు గాను109 సచివాలయాలను పూర్తి చేసి అందించామన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఉమ్మడి జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు,జిసిసి చైర్మన్ శోభ స్వాతి రాణి, ట్రైకర్ చైర్మన్ బుల్లిబాబు, ఎంపీపీ కూడా రాజబాబు, జడ్పిటిసి రేగమ్మచ్చలింగం, తదితరులు పాల్గొన్నారు.

దారకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి నాగభూషణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి నాగభూషణం నిర్లక్ష్యం వల్ల రోగులు ఇక్కట్లు పాలవుతున్నారని, వైద్యులు నిర్లక్ష్యం వల్ల అమాయక గిరిజనుడు చనిపోయాడని దుప్పిలవాడ మాజీ సర్పంచి అల్లంకి రాజు, గుమ్మిరేవుల మాజీ సర్పంచి బాబూరావులు ఆరోపించారు. తోకరాయి గ్రామానికి చెందిన కిముడు వెంకటరావు దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి నాగభూషణం నిర్లక్ష్యంతో మరణించాడని ఆరోపిస్తూ ధారకొండ పీహెచ్‌సీ ముందు ఆందోళన చేసారు. ఈ మేరకు మాజీ సర్పంచిలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారకొండ పంచాయతీ తోకరాయి గ్రామానికి చెందిన కిముడు వెంకటరావు కాలికి గాయంతో గత కొన్ని రోజులుగా బాదపడుతున్నాడని, దీనిపై ప్రతీ రోజులు ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నాడని, అయితే సోమవారం నుంచి ఆసుపత్రికి వచ్చిన వెంకటరావు కాలి గాయానికి వైద్యం చేయక, డ్రస్సింగ్ చేయక నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఈ నేపథ్యలో విశాఖ తీసుకెళ్లడానికి నిర్ణయించి, అంబులెన్స్ అడిగితే కూడా ఇవ్వలేదని, అంబులెన్స్ కోసం సీలేరు ఎస్సైతో చెప్పించినప్పటికీ ఇవ్వలేదని, అఖరికి జిల్లా కలెక్టర్‌తో వైద్యాధికారికు చెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అప్పటికి 108 వాహనంకు ఫోన్ చేయాలని చెప్పి అంబులెన్స్‌ను సప్పర్ల వరకూ పంపించి అక్కడ నుంచి 108 వాహనంలో చింతపల్లి తరలిస్తుండగా మార్గమధ్యలో వెంకటరావు మరణించారని, ఆసుపత్రికి తీసకువెళ్తే మరణించిన్లు ధృవీకరించారని, ఇది కేవలం వైద్యాధికారి నిర్లక్ష్యంతోనే మరణించారని, అనారోగ్యంతో ఉన్న గిరిజనుడుకు అంబులెన్స్ ఇవ్వడానికి వైద్యాధికారికి ఎందుకు అంత నిర్లక్ష్యమని, అధికారులు స్పందించి విచారణ జరిపి వైద్యాదికారిపై చర్యలు తీసుకోవాలని లేదంటే దుప్పిలవాడ, ధారకొండ, గుమ్మిరేవుల పంచాయతీ వాసులతో ధారకొండ పీహెచ్‌సీ ఎదుట ఆందోళన చేస్తామనిమాజీ సర్పంచిలు అల్లంకి రాజు, బాబూరావు లు హెచ్చరించారు.

ఆదివాసి జెఏసి ఎవరికీ మద్దతు ఇవ్వలేదు: ఆదివాసి జెఏసి

విశాలాంధ్ర - జీకేవీధి: రాబోయే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఆశావాహులకు ఎవరికి ఆదివాసి జెఏసి మద్దతు ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు స్పష్టం చేసారు. ఆదివాసి జెఏసి కండువాలతో కొంతమంది ,ఆదివాసి జెఏసి మద్దతు మాకేనని కొంతమంది ప్రచారం చేసుకొంటున్నారని తెలిసిందని, గత కొన్ని సంవత్సరాల నుండి పాలక పక్షం, ప్రతిపక్షాలు ఆదివాసీల పట్లా ఎలా వ్యవహరిస్తున్నాయో ఆదివాసి జెఏసి ఆదివాసీలకు పూర్తిగా వివరించడం జరిగిందని, దాంతో రాష్ట్రంలో ఏడు ఆదివాసీ నియోజకవర్గాలలో రాజకీయం నిశ్శబ్ద వాతావరణంలో ఉందని, ప్రతిపక్షం బలహీనత పాలకపక్షం బలంగా కనిపిస్తుంది తప్పా, వారికి, వీరికి తేడా లేదని, వారు, వీరు కూడా ఆదివాసీ జెఏసికి సమాన దూరమేనన్నారు. వారంతా ఒకతాను ముక్కలేనని, వారికి, వీరికి చిత్తశుద్ధి ఉంటే బోయవాల్మీకులను,బెంతి ఒరియాలను గిరిజన జాబితాలో కలపమని చేసిన అసెంబ్లీ తీర్మాణాలు వెనక్కి తీసుకొనగలరా అని ప్రశ్నిస్తూ, మత్స్యకారులతో సహా ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్పించమని, భూబదాలయింపు నిషేధ చట్టం, పీసా చట్టం సక్రమంగా అమలు చేయించగలమన్నారు. జీఓ శ్రీ స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయించగలమని ఆశావాహులు ప్రకటించగలరా అని, చట్టాల మీద అవగాహన లేనోళ్ళని, చట్టాలు సక్రమంగా అమలు చేయించలేనోళ్ళని చట్టసభలకు పంపిస్తే భవిష్యత్తులో ఆదివాసీ తరాలు అంతరించిపోతాయని, ఇప్పటికే చట్టాలు,హక్కులు సగం అయిపోయాయని, జీఓ శ్రీ రద్దు అయిపోయిన వీరు ఎవరు మాట్లాడం లేదన్నారు. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు ఓట్ల కోసం వేసే వేషాలన్ని ఆదివాసీలు చూసేసారని, అందుకే ప్రస్తుతం ఎవరికి మద్దతుగా నిలబడటం లేదని,ఉమ్మడి విశాఖ ఏజెన్సీలో అన్ని పార్టీలు అబద్దాలతో గెలిచి ఆదివాసీలను మోసం చేసాయని,అందుకే నిశ్శబ్ద వాతావరణంలో ఆదివాసీలున్నారని,ఓట్ల కోసం వచ్చే నాయకులకు భూబదాలయింపు నిషేధ చట్టం, పీసా చట్టం అమలు కోసం ఎందుకు మాట్లాడం లేదని, జీఓ శ్రీ రద్దు అయితే వీరు ఏమి చేసారో చెప్పాలని ఆదివాసీలు,ముఖ్యంగా ఆదివాసీ నిరుద్యోగులు నిలదీయాలని ఆయన కోరారు.

ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభ నగర్ గ్రౌండ్లో క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని బయటకు తీయడానికి మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపి.ఎం.ఎస్.ఎం.ఈ.డిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు పాల్గొని బ్యాడ్మింటన్, షటిల్ గేమ్‌ను ప్రారంభించారు. ఈ మేరకు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, సాలాపు మారయ్య, కంపర కోటీశ్వరరావు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, సాలాపు రమణ, కంపర రామకృష్ణ, అట్టా శంకర్, రాపర్తి అప్పారావు, దేవి, లక్ష్మి, రాములమ్మ, కాసులమ్మ పాల్గొన్నారు.

చీడికాడ: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా మండలంలోని జెబీపురం, చుక్కపల్లి, అర్జునగిరి గ్రామాలలో ఎంఈఓ బోంజిబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రికెట్ ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటుగా మానసిక ఉల్లాసం పెరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివా లయ సిబ్బంది, చీడికాడ హైస్కూల్ పిడి మళ్ళీశ్వరి, పంచాయతీ సెక్రటరీ గోపి తదితరులు పాల్గొన్నారు

క్రేన్ కిందపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పాల్తేరు గ్రామ సమీపంలో క్రేన్ కిందపడి పాల్తేరు గ్రామానికి చెందిన కొంకిపూడి నాగేశ్వరరావు(59) మృతి చెందాడు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మార్చేందుకు వెళ్లిన క్రేన్ పాల్తేరు సమీపంలో పశువులు తోలుకొని వస్తున్న నాగేశ్వరరావు ఢీకొంది. క్రేన్ కింద పడ్డ నాగేశ్వరావును ఈడ్చుకుంటూ కొంత దూరం వాహనం నడిచింది. అప్పటికే నాగేశ్వరరావు మృతి చెందాడు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాగాపు బాబూరావును పరామర్శించిన శీతంశెట్టి

విశాలాంధ్ర - దేవీపట్నం: ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన దేవీపట్నం మండల టిడిపి మాజీ అధ్యక్షుడు మాగాపు బాబూరావును ఇందుకూరుపేట ఆయన స్వగృహంలో టిడిపి మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావుతో పాటు సంఘం శ్రీకాంత్, శీతంశెట్టి వెంకట రత్తి, రెడ్డి ముచ్చు, వీర వెంకట

సత్యనారాయణ, పేరుగాని రామాయమ్మ, పెంటపాటి మోహనరావు, జొన్నల రాంబాబు, వల్లపాటి నాగేశ్వరావు, కారం పోశమ్మ, తుర్రం, సుబ్బారావు సూరి, వెంకటేశ్వర రావు పేరుగాని ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో కుష్ఠు వ్యాధి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కుష్ఠు నిర్మూలనా కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సత్యవాణి వైద్య సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం నేలతెరులో గల కేజీబీవీ స్కూల్‌లో జరిగిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలడం లాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే దగ్గరలో వున్న వైద్య సిబ్బందికి చూపించాలన్నారు. ఈ సందర్భంగా కుష్ఠు వ్యాధి లక్షణాలు తెలిపే గోడ పత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి, డిప్యూటీ పారా మెడికల్ అధికారి భీమేశ్వరరావు, స్కూల్ ప్రధానో ఉపద్యాయరాలు చంద్రకళ ఉపాధ్యాయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో రేష్మి, ప్రవళికలకు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 61 వ వార్డు మల్కాపురం గొల్ల వీధి ప్రాంతానికి చెందిన వాకాడ రేష్మి యాదవ్, వాకాడ ప్రవళిక యాదవ్ ఇటీవల విజయ నగరంలో జరిగిన అండర్ 17 అండర్ 19 బాలికల విభాగంలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. వీరిని వైఎస్ఆర్సిపి పశ్చిమ సమన్వయకర్త ఆర్డర్ ఆనంద్ కుమార్ శుక్రవారం అభినందించి వారికి 15 వేల రూపాయలను ఆర్థికసాయంగా అందించారు. ఈ బాలికలు ఇద్దరు వచ్చేనెల 3 4 తేదీన న్యూఢిల్లీలో జరగనున్న నేషనల్ బాక్సింగ్ పోటీలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో 60 వార్డ్ కార్పొరేటర్ పీవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీలకు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మద్దతు

విశాలాంధ్ర - జీకేవీధి:



అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షుడు పసుపులేటి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం జీకేవీధిలో సమ్మె చేస్తున్న అంగన్వాడీల మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ గత గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

వార్డు సభ్యుడు ఎంఎస్ఎన్ మూర్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట 6వ వార్డు సభ్యులు ఎంఎస్ఎన్ మూర్తి (బాబి) (47) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురి కావడంతో విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మూర్తికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మూర్తి మృతి పట్ల పాయకరావుపేట పాలకవర్గ సభ్యులు, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

అదుపు తప్పిన రోడ్డు రోలర్

విశాలాంధ్ర - సాగర్ నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో సాగర్ నగర్ నుండి బీచ్ రోడ్ వెళ్లే మార్గంలో జూ వెనుకగేటు వద్దశుక్రవారం సాయంత్రం నగరం నుంచి ఒక రోడ్ రోలర్ భీమిలిపోస్తుండగా సరిగ్గా జూ బ్యాక్ గేట్ వద్ద బాగా మలుపు ఉండడంతో రోడ్ రోలర్ అదుపుతప్పి బాల్తా పడింది. డ్రైవర్ నరసింగరావు ఆ ఇనుప చక్రాల కింద పడి మరణించాడు. అదే మార్గంలో ఒక మహిళ నడుస్తుం డడంతో ఆమెని ఢీకొనడంతో ఆమెకి కాళ్లు విరిగిపోయాయి అనంతరం ఆమెను కే జి హెచ్ కె తరలించారుఈ కేసును ఆరిలోవ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ప్రపంచ మాదిగ దినోత్సవం

విశాలాంధ్ర - గంగవరం: ప్రపంచ ఆరవ మాదిగ దినోత్సవం గంగవరం మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు నిడుమర్తి చిన్న బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తొలుత జిఎం పాలెం గ్రామంలో పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నిడుమర్తి సుజాత కేక్ కట్ చేసి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షుడు గడ్డం అనిల్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్ఫార్మ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వేమగిరి ముసలయ్య, గోకవరం మండలం ఎమ్మార్పీఎస్ కార్యదర్శి దేవరపల్లి వీరబాబు, లక్ష్మి, బుజ్జి, అరుణ, సూర్య కుమారి, ఎన్ వెంకట్రావు, ఎన్ బాపిరాజు, తదితరులు పాల్గొన్నారు.